క్లుప్తంగా

గ్రామాల శుభ్రత అందరి బాధ్యత


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పాణ్యం: గ్రామాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి చింతామణి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గోనవరం, ఆలమూరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గ్రామాల అభివృద్ధి కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దస్తగిరి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, సర్పంచ్‌లు లంకె రాజమ్మ, షేక్ మహ్మద్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మూల పెద్దమ్మ ఆలయంలో భక్తుల రద్దీ


మూలపెద్దమ్మను దర్శించుకుంటున్న భక్తులు

గడివేముల: కొలిచే వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న గడివేముల మూలపెద్ద అమ్మవారి ఆలయం, కార్తీకమాసం, మంగళవారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేకువజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన, ఆకుపూజ వంటి విశేష పూజలు నిర్వహించుకున్నారు. చైర్మన్ తలారి చైర్మన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఇంటింటికీ కుళాయి కనెక్షన్


ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంక్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కల్లూరు: ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి తాగు నీరు అందిస్తామని గ్రామీణ పారిశుద్ధ్య, నీటి పారుదల శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్)ఏఈ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉలిందకొండ గ్రామంలో రూ.78లక్షలతో 60వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్‌ఆర్‌ఎస్, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులకు భూమిపూజ చేశారు. ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంక్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, గ్రామ నాయకులు ఉలిందకొండ రమణరెడ్డి, ఎ.వి.రమణ, నాగేష్, శీన్నయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా పారుశుద్ధ్య పనులు

సి.బెళగల్: మండలంలోని గ్రామాల్లో మంగళవారం పారుశుద్ధ్య పనులను కార్మికులు ముమ్మరం చేపట్టారు. మురికి కాలువల్లో పూడిక తీత, వీధులను శుభ్రం చేయడం తదితర పనులు చేస్తున్నారు. ఈ మేరకు ఈఓఆర్డీ సందీప్ ఇనగండ్ల, కొండాపురం, గుండ్రేవుల గ్రామాలలో సర్పంచ్‌లు ఇమ్మానియేల్, రత్నమ్మ, మాధవితో కలిసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ మాట్లాడుతూ గ్రామాలలో వారంలో మంగళ, గురు, శనివారాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేట్టాలన్నారు. కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శులు జగదీష్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

సి.బెళగల్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా వడ్డించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని ఎంఈఓ ఆదామ్‌బాషా సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రం సి.బెళగల్‌లోని జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. భోజన ఏర్పాట్లపై ఆయన ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచనలు చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఓర్వకల్లు: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మంగళవారం మండలంలోని బొడ్డువానిపల్లె(భైరాపురం), మీదివేముల గ్రామాలలో నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పద్మనాభరెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, రమేష్‌నాయుడు, మద్దయ్య పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

కోడుమూరు రూరల్: మండలంలోని కల్లపరి గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరవుతారని తెలిపారు.

కరెంటు కష్టాలు ఉండవిక..

- రూ.98.65 కోట్లతో కొ్రత్రపాలూరులో 220 కేవీ సబ్‌స్టేషన్
- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


సబ్‌స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

గడివేముల: వ్యవసాయం దండగ కాదు..పండగ కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పటిష్ట కార్యాచరణ చేపట్టారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని కొ్రత్రపాలూరు గ్రామ సమీపంలో 220/132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం రూ.98.65 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి వర్చువల్ పద్ధతిలో తాడేపల్లి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ శామూన్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుడు డీఎస్ హబీబుల్లా, ఆర్‌డీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నంద్యాల వ్యవసాయ విభాగం అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.

గతంలో అరకొర కరెంటుతో రైతుల ఇక్కట్లు

గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ విద్యుత్ సరఫరా దయనీయంగా ఉండేదని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. కేవలం 7 గంటల పాటు, అది కూడా రెండు షిఫ్టులుగా పగలు, రాత్రి వేళల్లో సరఫరా చేసేవారని చెప్పారు. అలాగే ప్రతి వ్యవసాయ కనెక్షన్‌కు 130 నుంచి 170 యూనిట్ల విద్యుత్ మాత్రమే సరఫరా జరిగేదని, చాలీచాలని కరెంటుతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ పరిస్థితిని పూర్తిగా మార్చారన్నారు. రైతుల కష్టాలను గట్టెక్కించేందుకు ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు నిరంతరాయంగా 9 గంటల పాటు 250 నుంచి 300 యూనిట్ల వరకూ విద్యుత్ సరఫరా చేస్తున్నారు. కొ్రత్రపాలూరు గ్రామంలో 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మించడంతో చుట్టు పక్కల మండలాలకు నిరంతరం విద్యుత్, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు వీలవుతుందని తెలిపారు. సబ్ స్టేషన్‌లో భూములు కోల్పోయిన ప్రతి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ మూలింటి మాలిక్ బాషా, ఎంపీటీసీ తలారి మద్దమ్మ, ఎస్ఈ ఉమాపతి, ట్రాన్స్‌కో ఈఈ మధుసూదన్, సివిల్ ఈఈ కృష్ణారెడ్డి, టెలికాం ఈఈ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కల్లూరు: అర్బన్ పరిధిలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముజఫర్‌నగర్ జెడ్పీహెచ్‌సీ, ఎంపీపీ పాఠశాల, పందిపాడు ఎంపీపీ పాఠశాల పోలింగ్ కేంద్రాలను మంగళవారం జేసీ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలను ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులను, సౌకర్యాలపై ఆరా తీశారు. జేసీతో పాటు తహసీల్దార్ రమేష్‌బాబు వెంట ఉన్నారు. అలాగే తహసీల్దార్ రమేష్ బాబు కల్లూరు అర్బన్ పరిధిలోని శరీన్‌నగర్ ఎంపీపీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాసులుతో కలసి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు


స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు

కోడుమూరు రూరల్: స్పందన కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ జయన్న తెలిపారు. మండలంలోని ఎర్రదొడ్డి గ్రామంలో మంగళవారం అధికారులు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇకనుంచి మండల స్థాయిలో నిర్వహించే స్పందనతో పాటు, ప్రతి వారం ఒక గ్రామంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామన్నారు. స్పందనలో ప్రజలు సమర్పించే అర్జీలన్నింటిని పరిశీలించి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఎర్రదొడ్డి నుంచి లద్దగిరి వెళ్లే రహదారిని బాగు చేయించాలని, మంచి నీటి సరఫరా ఉదయం సాయంత్ర వేళల్లో చేయించాలని గ్రామస్తులు అర్జీలను సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏఈ గంగరాజు తదితరులు ఉన్నారు.

30న కాల్వబుగ్గలో వేలం పాట

ఓర్వకల్లు : మండలంలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గరామేశ్వరస్వామి దేవస్థానంలో ఏడాది కాలం పాటు పలు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఈ నెల 30వ తేదీన బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ డీఆర్‌కేవీ ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవదాయ శాఖ నిబంధనల మేరకు ఆలయంలో టెంకాయలు అమ్ముకొనుటకు, టీటీడీ కల్యాణ మండపం, సుంకిరెడ్డి కల్యాణ మండపంలో సప్లయ్ సామాన్లు సరఫరా చేయుటకు రూ.50 వేలు డిపాజిట్లు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా పేర్కొన్నారు. అలాగే దేవస్థాన ప్రాంగణంలో ఐస్‌క్రీమ్ విక్రయించుకునేందుకు రూ.20 వేలు, శుభకార్యాలయాల సమయంలో తాత్కాలిక కల్యాణ మండపం నిర్మించుట, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుట, చెప్పుల స్టాండ్, వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు, దేవస్థాన పరిధిలో నిర్మించిన 3 దుకాణాలలో వ్యాపారాలు చేసుకొనుటకు గాను రూ.5 వేల చొప్పున డిపాజిట్లు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గల వారు ఉదయం 10.30 గంటలకు నిర్వహించే వేలం పాటలో నిర్దేశించిన డిపాజిట్లు చెల్లించి పాల్గొనాలని సూచించారు.

నగరంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేస్తాం

- మేయర్ రామయ్య, ఎమ్మెల్యే కాటసాని
- 20వ వార్డులో రూ. 50లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నగర మేయర్ రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: నగరంలో అన్ని వార్డులు అభివృద్ధి చేస్తామని నగర మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం కల్లూరు అర్బన్ 20వ వార్డు ధనలక్ష్మీనగర్‌లో రూ. 50లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించి, శిలాఫలకం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నగర పరిధి రోజు రోజుకు విస్తరిస్తోందన్నారు. నగరంలో ప్రాధాన్యతలను అనుసరించి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. పాలక వర్గం వచ్చాక నగరంలో అనేక అభివృద్ధి పనులు చేయడంతో నగర వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వాలు ఓటమి భయంతో నగరపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మీరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జయరాముడు, కల్లూరు అర్బన్ క్లస్టర్-1 అధ్యక్షుడు భీమా శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పూలే ఆశయాలను సాధిద్దాం

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కల్లూరు అర్బన్ శరీన్‌నగర్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా.. పూలే ఆశయాలను నేరవేర్చుతూ పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జయరాముడు, సుదర్శన్‌రెడ్డి, నాయకులు తిరుపాల్, నాగమద్దిలేటి, శివారెడ్డి, రత్నం, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

ప్రజలందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ స్వాగతం పలుకుతున్న మహిళలు

సి.బెళగల్: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపురం గ్రామంలో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ, నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వీటింత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయాన్నే గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ మహిళలు ఇళ్ల వద్ద తిలకంబొట్టును పెడుతూ కర్పూర హారతులు, పూలమాలలతో స్వాగత నీరాజనాలు పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలుకాని సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. ఎన్నికల ముందు మెనుఫెస్టోలో ప్రకటించిన హామీలను తొంబైతొమ్మిది శాతం నేరవేర్చిన ఘనత సీఎంకు మాత్రమే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రత్నమ్మ, ఎంపీపీ బొంతల మునెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను, ఎంపీటీసీ సభ్యురాలు ప్రేమమ్మ, సింగల్ విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తుంగభద్ర నుంచి తాగునీరు ఇవ్వాలి

కల్లూరు : కల్లూరు అర్బన్ లక్ష్మీపురం గ్రామానికి తుంగభద్ర నది నుంచి పైపులైన్ ద్వారా తాగునీరు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. గ్రామంలో కలుషిత నీరు తాగి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారిని సీపీఎం బృందం మంగళవారం పరామర్శించింది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మధు, శ్రీనివాసులు, గోపి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో హిందూ ధర్మసమ్మేళనం


కొత్తూరు క్షేత్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాణ్యం: మండల పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం సమరత ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకొని స్థానిక కల్యాణ మండపంలో జరిగిన హిందు ధర్మసమ్మేళనంలో పాల్గొన్నారు. బేతంచెర్ల మండలం బుక్కాపురం భగవత్పాద ఆశ్రమ పీఠాధిపతి శంకరానందగిరిస్వామి ధర్మోపన్యాసము చేశారు. హిందువుల సనాతన ధర్మాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి ధర్మమన్నారు. కార్యక్రమంలో సమరత ఫౌండేషన్ సభ్యులు నాగమోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, దాసరి శ్రీనివాసులు, బాలిరెడ్డి, సాయి సృజన తదితరులు పాల్గొన్నారు.

తగ్గుముఖం పట్టిన అతిసారం

కల్లూరు: రెండు రోజులుగా కల్లూరు అర్బన్ 28వ వార్డు లక్ష్మీపురంలో ప్రబలిన అతిసార వ్యాధి మంగళవారం తగ్గుముఖం పట్టింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 38 ఓపీలు వచ్చారని మెడికల్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు. అందులో 15 మందిని కర్నూలు ప్రభుత్వా ఆస్పత్రికి రెఫర్ చేశామని, 12 మందికి పాఠశాలలోని వైద్య శిబిరంలో ఫ్లూయిడ్స్, బాటిల్స్, మిగిలిన వారికి అవసరమైన మందులు ఇచ్చామని తెలిపారు. అతిసార పూర్తిగా తగ్గే వరకు గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. వైద్య శిబిరం దగ్గర స్థానిక నాయకులు శేషి రెడ్డి పర్యవేక్షిస్తూ వైద్యాధికారులకు సహకరిస్తున్నారు. జిల్లా పబ్లిక్ హెల్త్ అధికారి డాక్టర్ ఉమాదేవి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని లక్ష్మీపురంలో అతిసారం ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.

యూటీఎఫ్ అధ్యక్షుడిగా కాంతారావు

గూడూరు రూరల్: మండల యూటీఎఫ్ అధ్యక్షునిగా చనుగొండ్ల హైస్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుడు కాంతారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం ఎన్నికల అధికారి జయరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ అహ్మద్, గౌరవ అధ్యక్షుడిగా వామన మూర్తిని ఎన్నుకున్నట్లు జయరాజు తెలిపారు.

బీమా తక్షణ సాయం అందజేత

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల గ్రామానికి చెందిన గోదా నాగరాజు(47) సోమవారం మరణించాడు. అతని భార్య వెంకటేశ్వరమ్మకు వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి మంగళవారం అందించారు. ఉప సర్పంచ్ గోదా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మాబాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయుడు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

సి.బెళగల్: మండల పరిధిలోని గొల్లలదొడ్డిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన ఎస్ఐ మన్మథ్‌విజయ్ మంగళవారం తెలిపారు. సమాచారం మేరకు గ్రామంలో సోదాలు నిర్వహించామన్నారు. గ్రామశివారులో పేకాటాడుతున్న గొల్లలదొడ్డికి చెందిన అశోక్‌రెడ్డి, షేక్ హజరత్, కురువ చంద్రన్న, గోనెగండ్ల మండలం పెద్ద నేలటూరుకు చెందిన గొల్ల లింగన్న అదుపులోకి తీసుకుని, రూ.1,050 స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

30న భక్త కనకదాసు జయంతి

గూడూరు రూరల్: మండల పరిధిలోని పెంచికలపాడులో ఈ నెల 30న నిర్వహించనున్న శ్రీ భక్త కనకదాసు 356వ జయంతి ఉత్సవాలను కురువలు ఐకమత్యంగా విజయవంతం చేయాలని యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పర్ల మహానంది పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం కె.నాగలాపురంలోని కర్రెమ్మ కట్ట గుడి వద్ద కురువ సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ భక్త కనక దాసు జీవిత చరిత్రను, ఆయన చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, ఎంపీటీసీ మద్దిలేటి, క్రిష్ణ, యుగంధర్, చంద్రశేఖర్, గోవిందు, వెంకటరాముడు, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యానికి భరోసా

గడివేముల: పశువుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని నంద్యాల ఉప సంచాలకులు రమణ మూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పశువైద్యశాలలో పాడిరైతులకు పశువిజ్ఞాన ఒడి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ డాక్టర్లు సూచించ విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1962 ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రమోషన్‌పై బండిఆత్మకూరుకు వెళ్తున్న కొ్రత్రపాలూరు పశు సంవర్ధక సహాయకుడు పాపిరెడ్డిని రైతులు, అధికారులు సన్మానించారు. పశువైద్యాధికారిణి సాయి హరిణి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్



కరిముల్లాను అభినందిస్తున్న శివరామ్

పాణ్యం: మండల పరిధిలోని ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఇంజినీరింగ్ అధ్యాపకుడు కరిముల్లా బాషాకు గుంటూరు కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ప్రమాదాలను, ట్రాఫిక్‌జాంలను, రహదారి రద్దీలను తగ్గించడంలో పరిశోధన చేయడంతో డాక్టరేట్ లభించిందని ప్రిన్సిపాల్ జయ చంద్రప్రసాద్ మంగళవారం తెలిపారు. కరిముల్లాను కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతిరాముడు, డైరెక్టర్ శివ రామ్, డీన్ డాక్టర్ అశోక్‌కుమార్ తదితరులు అభినందించారు.

ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నదే

- పార్టీలకతీతతంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్
- అనుగొండ, గుండ్రేవులలో 'ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే'


గుండ్రేవులలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్,


అనుగొండలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కోడుమూరు రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని అనుగొండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించారు. అలాగే 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగాను లబ్ధి పొందిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ సంక్షేమ ఫలాలను అందజేస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సాగించిన పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. తాను ప్రజలకు ఏమి చేస్తానో చెప్పకుండా కేవలం ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.300కోట్లు ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓఆర్డీ మంజుల, గ్రామ సర్పంచు మాదమ్మ, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, నేతలు రామక్రిష్ణారెడ్డి, మధుమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు సీఎం జగన్


సి.బెళగల్: రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ. 30,68,61,784 లను సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ఎంపీపీ బొంతల మునెప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, నాయకులు శ్రీనివాసరెడ్డి, రఘురెడ్డి, నాగరాజు, బసయ్య పాల్గొన్నారు.

కంబదహాల్లో....

మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరవుతున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

కర్నూలు సిటీ: దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని ఈ.తాండ్రపాడు -2, 38వ వార్డు మునసాగపాడు సచివాలయాల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నెహిమియా, మండల కన్వీనర్ మహబూబ్ బాషా, రేమట ఎస్.సంపత్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


లొద్దిపల్లెలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న దృశ్యం

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

ఓర్వకల్లు: రాష్ట్రంలో సువర్ణపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీరెడ్డి చెన్నారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో ' 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచు పుష్పమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చెన్నారెడ్డితో పాటు, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, ఎంపీటీసీ నాగశిరీష హాజరయ్యారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రాజేశ్వరరెడ్డి, నాగేంద్రారెడ్డి, మద్దిలేటి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.